శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## హనుమంతసేవ ఉత్సవంలో కోదండ రామస్వామి



బుచ్చి ఏప్రిల్ 2 ప్రభాతవార్తబుచ్చిరెడ్డిపాలెం కోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు భక్తులకు హనుమంతసేవ ఉత్సవంలో దర్శనమిచ్చారు. స్వామి గ్రామోత్స వంలో భక్తులు దర్శించుకొని పరవశించారు. కార్యక్రమాలను ఆలయ వ్యవస్థపాక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి పర్యవేక్షించారు. నిత్యం బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. రకరకాల రంగుల రాట్నంతో చిన్నిపిల్లలు ఆహ్లాదకరంగా ఆనందిస్తున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్



**నెల్లూరు సిటీ,ఏప్రిల్2,ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి మొదలు కానుండడంతో పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ శుభాకాంక్షలు తెలిపారు. మేయర్మాట్లాడుతూ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరూ తప్పనిసరిగా నిర్ధేశించిన సమయానికి పరీక్షా కేంద్రాల కుచేరు కోవాలని సూచించారు.విద్యార్థులందరూ పరీక్షలురాసే సమయంలో ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశ్నా పత్రాలను క్షుణ్ణంగా చదివి పరీక్ష రాయాలని మేయర్ తెలిపారు.వేసవికాలందృష్టిలో ఉంచుకుని విద్యార్థులతల్లిదండ్రులందరూ తమ పిల్లలకు తగుజాగ్రత్తలుతీసు కోవాలనికోరారు. విద్యార్థులు ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మేయర్ ఆకాంక్షించారు.

# నేడు సిఎం సమావేశం

**నెల్లూరుసిటీ,** ఏప్రిల్ 2,ప్రభాతవార్త నేడు తాడేపల్లిలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి అధ్యక్షతన వైసిపి నేతల సమావేశం నిర్వహించనున్నారు.ఈ మేరకు జిల్లాలోని కీలక నేతలకు,ఎమ్మెల్యేలు,ఎంపీలు,కోఆర్డినేటర్లు పార్టీ అధ్యక్షులను రమ్మని వర్తమానంఅందింది.మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి ద్వారా జిల్లా నేతలకు వైసిపి అదిష్టానం కబురు పంపింది.ఈ మేరకు అందరూ అమరావతి వెళ్లేం దుకు నేతలు సిద్ధమైయ్యారు.ఈ సమావేశానికి ముందు జిల్లాలో ఇటీవల చోటు చేసుకున్నరాజకీయ పరిణామాలు,బహిష్క రించిన ఎమ్మెల్యేల నియోజక వర్గాల్లో పార్టీ పరిస్థితి,అలాగే ఉదయగిరిలో ఇన్చార్జిని నియమించే అంశాలపై మంత్రి గోవర్ధన్రెడ్డితో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఈ సమావేశంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి,ఆదాల ప్రభాకర్రెడ్డి,మంత్రి గోవర్ధన్రెడ్డితో పాటు కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస్రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు తెలియవచ్చింది.ఉదయగిరిపై దృష్టిపెట్టిస్థానిక నేతల అభిప్రాయాలనుతెలుసుకుని అనంతరం ఒక నిర్ణయం తీసుకుంటారని వైసిపివర్గాలు పేర్కొంటున్నాయి .పెద్దలు మాజీఎంపీ మేకపాటి రాజమోహన్రెడ్డితో కూడా ఈ పాటికే చర్చించారని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సమావేశం అనంతరం కీలకనేతలు ముగ్గురు ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డితో భేటీ కానున్నట్లు తెలిసింది.అనంతరం ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగే రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశానికి జిల్లా నేతలందరూ పాల్గొంటారు.ముందస్తు ఎన్నికల ప్రచారం, మంత్రివర్గంలో మార్పులు,చేర్పులు రాబోయే ఎన్నికలకు సిద్ధం చేయడానికి ఈసమావేశం కీలకం కాబోతున్నట్లు వైసిపి వర్గాలు చెబుతున్నారు.మరోవైపు మాజీమంత్రి పేర్ని నాని ఆదివారం మంత్రివర్గంలో ఎటువంటి మార్పులు ఉండబోవని స్పష్టం చేయడం జరిగింది.అయితే జిల్లాలో ఇటీవల రాజకీయసమీకరణలు వేగంగా మారాయి.కీలకమైన ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీ నుంచి సస్పెండ్ కావడం జరిగింది.ఈవ్యవహారంలో ఇప్పటివరకు జిల్లా నేతలు స్పష్టమైన అభిప్రాయానికి రాలేకపోతున్నారు.ఇందుకు ఉదాహరణగా ఉదయగిరి ఇన్చార్జిని నియమించడానికి ఒక నిర్ణయం తీసుకోలేకపోయారనేది పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాని 10స్థానాల్లో గెలుపొందిన వైసిపి ఎమ్మెల్యేలు,కొత్తగా చేరిన కందుకూరు నియోజకవర్గంతో పాటు వెంకటగిరి,నెల్లూరు రూరల్,ఇన్చార్జిలను కూడా ఈ సమావేశానికి రావాలని అదిష్టానం పిలుపునిచ్చింది.ఆదివారం వైసిపి ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో నిలిచిన పనులు,పెండింగ్ బిల్లులు,గత ఎన్నికల్లోఇచ్చిన హామీలు తదితర అంశాలను క్రోడీకరించి సిఎం జగన్ మోహన్రెడ్డి దృష్టికి తీసుకువెళ్లనున్నారు.తద్వారా కొంతమేరకైనా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించుకునేందుకు వీలుపడుతుందని శాసనసభ్యులుభావిస్తున్నారు.అలాగే గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంపై కూడా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చిస్తారని వైసిపి అదిష్టానం పేర్కొంటోంది.

## అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**నెల్లూరు సిటీ,ఏప్రిల్2,ప్రభాతవార్త** సీఎం జగన్మోహన్రెడ్డి నాలుగేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నెల్లూరు ఎంపీ,రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్రెడ్డి పిలుపునిచ్చారు.నెల్లూరు రూరల్పరిధిలోని సచివాలయ కన్వీనర్లతో ఆదివారం ఉదయం ఆదాల నివాసంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ ఆదాల మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు,గృహసారధులు,వాలంటీర్లు,ద్వారా గత నాలుగేళ్లలో జరిగిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని కోరారు.సచివాలయ వ్యవస్థ దేశంలోనే ఉత్తమమైదని కొనియాడారు.ప్రతి 2000ఇళ్లకు ఒక సచివాలయం ఏర్పాటుతో సర్టిఫికెట్ల కోసం ఎమార్వో,ఎంపిడిఓ తదితర అఫీసులకు వెళ్లాల్సిన లేదన్నారు.పథకాలు అందకపోవడానికి కారణాలను వివరించాలని తెలిపారు.లోపాలు తెలుసుకుని సవరించుకుందామని తెలిపారు.కార్యక్రమంలో విజయడైరీ చైర్మన్ కొం డ్రడ్డి రంగారెడ్డి,డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్రెడ్డి,కార్పొరేటర్లు మొయిళ్ల గౌరీ,బొబ్బల శ్రీనివాస్యాదవ్,అవినాష్,మూలే విజయభాస్కర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉడత బెదిరింపులకు భయపడరు..



**వెంకటాచలం ఏప్రిల్ 2 ప్రభాతవార్త** సోమిరెడ్డి లాంటి పిరికిపందులు ఉడత బెదిరింపులకు బయపడే బహిస్టుడు కాని,పిరికి వారు ఎవ్వరు లేరని మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి పేర్కొన్నారు.అది కారంలో ఉన్న అదికారులను బెదిరించడం సోమిరెడ్డి నైజ్యం అన్నారు.గతంలో తిరుమల దేవస్థానంలో ప్రధాన అర్చకుడుగా పని చేస్తున్న రమణదీక్షపై సోమిరెడ్డి వాడిన భాష దారుణమన్నారు.ఇప్పుడు అదికారులుపై అదే తంతాలో బాషను వాడుతున్నారు. న్యాయంగా నిజాయితీగా పనిచేసే అదికారులకు అండ,దండలు అందిస్తామన్నారు.అడ్రస్ లేని నాయకులు మాట్లడే మాటలకు విలువలేదని వాటి గురించి పట్టించుకోవలసి అవసరంలేదన్నారు.గ్రామాలో పర్యటించి అభివృద్ధి పరమైన సమస్యలు ఉంటే సత్వరమే పూర్తి చేసి సమస్యను పరిష్కారించటం జరుగుతుందని తెలిపారు.ప్రతి కుటుంబానికి ప్రభుత్వ అందించే సంక్షేమా ఫలాలు అందుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.అనేక సంవత్సరాలగా సుదీర్ఘ కాలంగా పరిస్కారం కానీ కామినేని చెరువును రైతులకు ధృవీకరణ పత్రాలు పంపిణి చేశామన్నారు.78 లక్షలతో సిమెంట్ రోడ్లు,70 లక్షలతో డ్రైన్లు మంజూరు చేసి పూర్తి చేశామన్నారు.చుక్కల భూముల సమస్యలను ఒకే ఒక్క జోవోతో ముఖ్యమంత్రి పరిష్కరించారని త్వరలో సిఎం చేతులు మిాదగా పాస్ పుస్తకాలు రైతులకు అందించే ప్రయత్నం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.తమ పరిపాలనలో అన్నివర్గాలు ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా భవిష్యత్తులో మరింత ఎక్కువగా పని చేస్తామని మంత్రి వెల్లడించారు.1.50,లక్షలతో మంచి నీటికోసం ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో పూర్తి చేయటం జరిగిందన్నారు. గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేయడం ప్రదాన అజెండాగా పెట్టుకోనీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామన్నారు.పలు కార్యక్రమాలకు మంత్రి ప్రారం భించారు. ఈకార్యక్రములో ఎంపీడివో సుస్మిత,ఇరిగేషన్ డిఈ శ్రీనివాసులురెడ్డి,స్దానిక వైసిపి నాయకులు మోహన్నాయడు,భాస్కర్నాయడు,జిల్లా వైసిపిఅదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య, తదితరులు పాల్గోన్నారు.

## సమన్వయ కమిటీ సమావేశం



**నెల్లూరు ఏప్రిల్ 2, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్.అబ్దుల్అజీజ్ అధ్యక్షతన ఉమ్మడి నెల్లూరు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా టీడీపీ పొలిట్బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, నెల్లూరు, ఒంగోలు పార్లమెంట్ల కోఆర్డినేటర్ బీసీ జనార్ధన్రెడ్డిలు పాల్గొన్నారు. ఈ నెల 7న మాజీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు నెల్లూరు కేంద్రంగా నిర్వహించనున్న 35 నియోజకవర్గాల జోన్ ఫోర్ సమీక్ష, ఈనెల 23న నెల్లూరు నగరంలో నిర్వహించనున్న జోన్ ఫోర్ బీసీ విభాగ సమావేశాలు అజెండాగా నగర పరిధిలోని వేణుగోపాలస్వామి కళాశాల మైదానంలో జోన్ ఫోర్ సమావేశాలు నిర్వహించాలని వారు తీర్మానించారు. ఈ సమావేశం అనంతరం సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్, రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, గూడూరు, సూళ్ళూరుపేట, కావలి, నెల్లూరు నగరం, కందుకూరు నియోజకవర్గాల ఇన్చార్జ్లు పాశం.సునీల్కుమార్, నెలవల.సుబ్రమణ్యం, మాలేపాటి.సుబ్బానాయుడు, కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, ఇంటూరి.నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొమ్మి.లక్ష్మయ్యానాయుడు, కంభం.విజయరామిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం. వెంకటరమణారెడ్డి, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు జడ్.శివప్రసాద్, చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, బొమ్మి.సురేంద్ర, బుల్లెట్.రమణ, బొమ్మన.శ్రీధర్, నెలబల్లి.భాస్కర్, దివి.శివరాం, కన్నబాబు, తాళ్ళపాక.అనూరాధ, కొండూరు.పాలిశెట్టి, వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డి, వేనాటి.సతీష్రెడ్డి, చెంచలబాబుయాదవ్, దావా.పెంచలరావులు పాల్గొన్నారు.

## కోలాహాలంగా రెడ్క్రాస్ ఎన్నికలు



**నెల్లూరు ఏప్రిల్ 2, ప్రభాతవార్త-వైద్యం** అనేక రకాల సేవా ప్రాజెక్టులను కలిగి కోట్లాది రూపాయల కార్పస్ ఫండ్తో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా కమిటీ ఎన్నికలు ఆదివారం నగరంలోని మద్రాస్ బస్టాండు సమీపంలో ఉన్న ఆ సంస్థ కార్యాలయంలో కోలాహలంగా జరిగాయి. 15మంది మేనేజింగ్ కమిటీ సభ్యుల పదవుల కోసం 34మంది బరిలో నిలిచారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి. చంద్రశేఖర్రెడ్డి పక్షాన గునుపాటి.ప్రసాద్రెడ్డి, సుధీర్నాయుడు, బయ్యా.ప్రసాద్, మలిరెడ్డి.కోటారెడ్డి, వై.రంగయ్యనాయుడు, సురేష్కుమార్ తదితర 15మంది సేవా ప్యానెల్ పేరుతో బరిలోకి దిగారు. మిగతా 19మంది ఎలాంటి ప్యానెల్ లేకుండా స్వతంత్రులుగానే పోటీ చేశారు. గత ఫిబ్రవరి వరకు రెడ్క్రాస్ చైర్మన్గా ఉన్న పర్వతరెడ్డి.చంద్రశేఖర్రెడ్డి రెండో దఫా పోటీలో నిలిచి ఓటేశారు. ఎన్నికల్లో గెలిచి పాలకవర్గంలో సభ్యులుగా పాగా వేసేందుకు పోటీ చేసిన వారు తమ ప్రచారాన్ని హోరెత్తించారు. ఓటేసే ముందు వరకు తమ, తమ అనుయాయులతో రోడ్లు మీద కరపత్రాలు పంచుతూ ఓటును అభ్యర్థించారు. పోలింగ్ ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు రహస్య బ్యాలెట్ పద్ధతిన జరిగింది. ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించాయి. భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారి, డీసీఓ తిరుపాలురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పోలింగ్ తీరును ఆర్డీఓ మలోల తదితరులు పర్యవేక్షించారు.

నెల్లూరుతోపాటు కావలిలోపోలింగ్ జిల్లాలోని ప్రాంతాలను రెండు భాగాలుగా విభజించారు. నెల్లూరు, ఆత్మకూరు, చేజర్ల, కలువాయి, కొడవలూరు, మర్రిపాడు, ఉదయగిరి, విడవలూరు రెడ్క్రాస్ సబ్ బ్రాంచీలలో సభ్యత్వం కలిగిన వారికి కావలి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద ఉన్న రెడ్క్రాస్ కార్యాలయంలో పోలింగ్ నిర్వహించారు. 7,138 ఓట్లకు గాను పోలైన ఓట్లు 4001 జిల్లాలో ఓటర్ జాబితా ప్రకారం 7,138 రెడ్క్రాస్ జీవిత కాల సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. వీరి కోసం నెల్లూరులో 15 పోలింగ్ బూత్లను, కావలిలో 7 పోలింగ్ బూత్లను కలిపి 22బూత్లు ఏర్పాటు చేశారు. నెల్లూరులో 2,961 ఓట్లు, కావలిలో 1040 ఓట్లు కలిపి 22 బూత్లు ఏర్పాటు చేశారు. మొత్తం కలిపి 4001 ఓట్లుపోలయ్యాయి. 56శాతం ఓటింగ్ నమోదైంది. అంతర్జాతీయ స్విమ్మర్ గోలి.శ్యామల, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్రెడ్డితోపాటు మాజీ మేయర్ భానుశ్రీలతోపాటు పలువురు ప్రముఖులు ఓటేశారు. ఓట్లు గల్లంతు అయ్యాయంటూ వాగ్వివాదం నెల్లూరు నగర మాజీ మేయర్ నందిమండలం. భానుశ్రీ, జర్నలిస్టు దయాశంకర్ లాంటి కొంతమంది తాము ఓటేసేందుకు వస్తే ఓట్లు లేవనడం సరికాదంటూ వాదనకు దిగారు. భానుశ్రీ మాట్లాడుతూ గత ఎన్నికల్లో వేసిన ఓటు ఇప్పుడు లేదంటే ఎలా పోతుందని ఎన్నికల అధికారి తిరుపాల్రెడ్డితో వాగ్వివాదనకు దిగారు. తాను ఏమి చేయలేనని, తనకు ఇచ్చిన ఓటర్ లిస్టులో పేరుంటేనే అనుమతిస్తామన్నారు. అంతలేనే ఎన్నికలను పరిశీలించేందుకు అక్కడికి వచ్చిన ఆర్డీఓ మలోలతో భానుశ్రీ వాగ్వివాదానికి దిగారు. తమ ఓట్లు కావాలనే తొలగించారంటూ ఎన్నికలను ఆపాలని లేదంటే తమకు ఓటు ఇవ్వాలని హల్చల్ చేశారు. రెడ్క్రాస్ సెక్రటరీ వద్దకు వెళ్ళి తమ పేర్లు లైఫ్ మెంబర్ జాబితాలో ఉన్నాయని సర్టిఫికేట్ తెచ్చారు. సర్టిఫికేట్ను చూపి ఓటు ఇవ్వాలని ఆందోళన చేశారు. ఎన్నికల అధికారి మాత్రం ఓటర్ జాబితాలో ఉంటేనే అనుమతిస్తామని చెప్పారు. అనంతరం భానుశ్రీ మాట్లాడుతూ తమ ఓట్లు గల్లంతుపై కోర్టుకు వెళ్తామని ప్రకటించి వెళ్ళారు. ఆత్మకూరు బ్రాంచ్లో 100 ఓట్లు గల్లంతు ఆత్మకూరు రెడ్క్రాస్ సబ్బ్రాంచ్ తరపున పలువురు ఓటేసేందుకు నెల్లూరుకు వచ్చారు. ఇక్కడ వారికి తమ ఓట్లు లేవని ఓటుకు అనుమతి లేదని చెప్పారు. దీంతో ఆత్మకూరు రెడ్క్రాస్ జీవిత కాల సభ్యులపైన లక్కు.ప్రసాద్, నాగయ్య, లక్ష్మీపతి తదితరులు మాట్లాడుతూ ఆత్మకూరులో 256ఓట్లు ఉన్నాయన్నారు. వాటిలో ఇక్కడ 100ఓట్లు తీసేశారన్నారు. ఇది ఎలా జరిగిందంటూ మరోమారు ఎన్నికల అధికారులతో వాదనకు దిగారు. తాము పనులు పూర్తి మానుకుని ఇంత దూరం చార్జీలు పెట్టుకుని ఇక్కడకు వస్తే ఓటు లేకుండా చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఈ విషయమై రెడ్క్రాస్ అధికారులు వివరణ ఇస్తూ ఓట్లు అప్లోడ్ చేసేటప్పుడు మిస్ అయి ఉండవచ్చన్నారు. ముందుగానే ప్రకటించిన ఓటర్ జాబితాను పరిశీలించుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. జీవితకాలపు సభ్యులు 7,704మంది ఉన్నారు. ఓటర్ లిస్టు ప్రకారం 7,138మంది ఉన్నారు. అంటే మిగతా ఓట్లు గల్లంతు అయ్యాయని జీవితకాల సభ్యులు పేర్కొంటున్నారు. హడావిడిగా ఎన్నికలు నిర్వహించడం వల్లే ఇలా అయిందని కొంత సమయం ఇచ్చి ఉంటే ఇలా జరిగేది కాదన్నారు. నెల్లూరుకు వచ్చి ఓటు వేసిన అంతర్జాతీయ స్విమ్మర్ గోలి.శ్యామల తూర్పు గోదావరి జిల్లా సామర్లకోటకు చెందిన గోలి.శ్యామల అంతర్జాతీయ స్విమ్మర్, శ్రీలంక నుండి ఇండియాకు సముద్రంలో 30 కిలోమీటర్లు స్విమ్మింగ్ చేసి అంతర్జాతీయ స్విమ్మర్గా మారారు. ఆమె ప్రస్తుతం హైదరాబాద్ నుండి నెల్లూరుకు వచ్చి రెడ్క్రాస్ కమిటీకి జరుగుతున్న ఎన్నికల్లో ఓటేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది రెడ్క్రాస్ కమిటీ తనను నెల్లూరులో సన్మానించారన్నారు. అప్పుడు ఇక్కడ రెడ్క్రాస్ పక్షాన జరుగుతున్న సేవా కార్యక్రమాలు తనను ఎంతగానో ఆకర్షించాయన్నారు. అందువల్ల తాను నెల్లూరు రెడ్క్రాస్ జీవితకాల సభ్యురాలిగా అప్పుడే సభ్యత్వం తీసుకున్నానని ఆమె తెలిపారు.

ప్రశాంతంగా ఎన్నికలు ఎన్నికల అధికారి తిరుపాల్రెడ్డి రెడ్క్రాస్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పోలైన ఓట్లను బూత్ల వారీగా సీల్ చేసి స్ట్రాంగ్రూమ్లో భద్రపరిచామన్నారు. తనకు ఇచ్చిన ఓటర్ల జాబితా ప్రకారం పోలింగ్ నిర్వహించాను. ఎన్నికల నిర్వహణకు సహకరించిన అభ్యర్థులు, ఓటంయిన రెడ్క్రాస్ జీవితకాల సభ్యులను అభినందించారు.

## వచ్చే ఎన్నికల్లో మళ్ళీ విజయమే లక్ష్యంగా పనిచేద్దాం



**ఆత్మకూరు,ఏప్రిల్2ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీధర్గార్డెన్స్లో ఆదివారం ప్రజాప్రతినిధులు , వైసిపి నాయకులు, సచివాలయ కోఆర్డినేటర్లు, కన్వీనర్లతో ' జగననేన మా భవిష్యత్తు ' అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిఅందిస్తున్న సంక్షేమ పాలనకు ప్రజలంతా పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కొన్ని మీడియా చానల్స్ , సోషల్ మీడియా వారు ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారని , అలాంటి వాటిని తిప్పి కొట్టేందుకు సిద్ధంగ ఉన్నారన్నారు. తమ కుటుంబం కూడా పార్టీ మారుతందని ప్రచారాలు చేశారని తమ కుటుంబమంతా ఎప్పుడూ జగనన్నతోనే ఉంటామన్నారు. జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం రెండవ ప్రాధాన్యత ఓటుతోనే విజయం సాధించారని మనం ఒక్కరమే పోటీ చేస్తే వాళ్ళందరూ కలసి మన మీద పోటీ చేసి గెలిచారన్నారు. రానున కాలంలో ప్రజలందరిని మరింత ప్రలోభాలకు గురిచేసే ప్రమాదముందని కానీ మనమంతా సమిష్టిగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇలాంటి ముఖ్యమంత్రి మళ్ళీ అధికారంలోకి వచ్చేలా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్జగన్మోహన్రెడ్డి ఓవైపు సంక్షేమ పాలనఅందిస్తూనే మరో వైపు అభివృద్ధిని సైతం పరుగులు తీయిస్తున్నారన్నారు. పోర్టుల నిర్మాణాలు పూర్తయితే పారిశ్రామికంగా రాష్ట్రం ముఖ్యంగా మన జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని , ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. రానున్న ఎన్నికల్లో మనమంతా సమిష్టిగా పనిచేసి ముఖ్యమంత్రిగా మరోసారి జగన్మోహన్రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తాను కూడా దివంగత మంత్రి తమ సోదరుడు గౌతమ్రెడ్డి లాగే మీ వెంట నడుస్తానని , ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.అందరి సహకారంతోనే ఆత్మకూరును అభివృద్ధిసాధ్యమవుతుందని పేర్కొన్నారు. 11న రెవెన్యూ సమస్యల ప్రత్యేక సమీక్ష ఆత్మకూరు నియోజకవర్గంలో నెలకొని ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11న రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని భూ పంపిణీ, చుక్కల భూములు, సాదా బైనామా, పాసుపుస్తకాల మంజూరు, ఈనాం భూములు తదితర సమస్యలను మండలానికి ఓ గంట సమయం కేటాయిస్తూ నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ , ఆర్డిఓలతో కలసి ప్రత్యేక సమీక్ష నిర్వహించి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో పంచాయతీల్లో మండలాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని 11న జరిగే సమీక్షలో చర్చించి పరిష్కరించుకోవచ్చని సూచించారు.ఈకార్యక్రమంలో అనంతసాగరం ,ఏఎస్పేట జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, ఆత్మకూరు,అనం తసాగరం మండలాధ్యక్షులు కేతా వేణుగోపాల్రెడ్డి , పెయ్యల సంపూర్ణమ్మ, వైసిపి సీనియర్ నాయకులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పి.శ్రీనివాసులునాయుడు, జి.శ్రీనివాసులునాయుడు, కె.సుధాకర్రెడ్డి, ఆత్మ కూరు రూరల్ , మర్రిపాడు మండల జెసిఎస్ కన్వీనర్స్ రాజేంద్ర, మోహన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నుడా జీవంతో ఉందా మరణించిందా



**నెల్లూరు ఏప్రిల్ 2, ప్రభాతవార్త-వైద్యం** ఈ జిల్లాలో నెల్లూరు పట్టాణాభివృద్ధి సంస్థ జీవంతో ఉందా లేదా మరణావస్థలో ఉందో అర్థం కావడం లేదని తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి, బీద, అబ్దుల్లు మాట్లాడుతూ జిల్లాలో భూఆక్రమణలు జరుగుతున్నాయని, అనుమతులు లేకుండానే లేఅవుట్లు వేస్తున్నారని రెండురోజుల క్రితం జగన్ సాక్షి పత్రికలో తాటి కాయంత అక్షరాలతో వార్త రాసిందన్నారు. కావలి నుంచి వెంకటగిరి వరకు వేలాదిగా ఉన్న అక్రమ లేఅవుట్లపై పోరాటం చేయాలని సమన్వయ కమిటీ సమావేశంలో వారు తీర్మానించారు. ప్రజల సొత్తును కోట్లాది రూపాయలు జీతాలుగా తీసుకుంటున్న అధికారులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. అల్లీపురంలో పంట కాలువలు, కాలువ పోరంబోకులను ఆక్రమించి అనుమతులు లేకుండా లేఅవుట్ వేస్తుంటే అధికారులు ఏం చేశారని నిలదీశారు. నుడా పరిధిలో ఉన్న అన్ని చోట్ల అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి నిబంధనలకు తూట్లు పొడుస్తుంటే సంబంధిత అధికారులు గాడిదలు కాస్తున్నారాని దుయ్యబట్టారు. ఎకరాలకు ఎకరాలు లేఅవుట్లు వేస్తూ కనీసం పిల్లలు ఆడుకోవడానికి లేకుండా చేయడంతోపాటు ప్రజా ప్రయోజనాలకు సెంటు భూమి కూడా వదిలిపెట్టకపోవడం దుర్మార్గమన్నారు. 25, 30అడుగుల వెడల్పు గల రోడ్లు వేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. టీడీపీ హయాంలో నుడా బ్రహ్మాండంగా పనిచేసిందన్నారు. ఇరిగేషన్ శాఖలో నాలుగు పద్దుల ద్వారా సాగే పనుల్లో కొన్ని వందల కోట్ల అక్రమాలు జరుగుతుంటే జిల్లా ఉన్నతాధికారులు స్పందించారాని ప్రశ్నించారు. పారదర్శకంగా పనిచేసి అక్రమాలను అడ్డుకోవాల్సిన ఐఏఎస్ అధికారులు చేతులు కట్టుకు కూర్చోవడం బాధాకరమన్నారు. ప్రజల సొత్తును పనులు చేయకుండానే తినేస్తుంటే లక్షలకు లక్షలు జీతాలతోపాటు లంచాలు తీసుకుంటున్న ఇరిగేషన్ శాఖలోని కొందరు అధికారులు చూస్తూ ఊరుకోవడం సిగ్గనిపించలేదా అని అన్నారు. కనుపూరు కాలువ పనుల్లో జరుగుతున్న అక్రమాలపై నేను ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేయిస్తే మొదట సమాచారం ఇస్తామన్న అధికారులు, చివరకు మంత్రి ఒత్తిడితో చేతులెత్తేశారన్నారు. జిల్లాలో నుడాతోపాటు ఇరిగేషన్, మైనింగ్ శాఖలనుమూసివేసికొందరు అధికారులు లంచాల్లోమునిగితేలుతున్నారన్నారు.గూడూరు డివిజనులో సిలికా అక్రమ మైనింగ్కు అంతులేకుండా పోయిందని, టీడీపీ దోపిడీలకు పాల్పడుతున్నవారిని వదిలిపెట్టబోమన్నారు. చంద్రబాబు పర్యటన ముగిసిన తరువాత ఒక్కో అంశంపై పోరాటం చేపడతామని వారు హెచ్చరించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని 36 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 32 చోటకల వైసీపీ ఎమ్మెల్యేలున్నారన్నారు. అందుకే మా అభ్యర్థి శ్రీకాంత్కు 32వేలకు పైగా మెజార్టీ వచ్చిందన్నారు. తోడేరును మంత్రిని చేసిన తరువాత జిల్లాలో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని, కోర్టులో దొంగతనం నుంచి ఎమ్మెల్యేలు సస్పెన్షన్ వరకు అనేక సంఘటనలు జరుగుతున్నాయన్నారు. మంత్రివర్గంలో ఆయన అడుగుపెట్టినప్పటి నుంచి ఏడాదిలో జిల్లాలో ఎమ్మెల్యేలు బయటకు వచ్చేశారన్నారు. రాబోయే రోజుల్లో తోడేరుకు వ్యతిరేకంగా చాలా చూడబోతున్నామన్నారు. తోడేరు మంత్రి అయిన తరువాత చాలా మంచి ఫలితాలు చూస్తున్నామని థ్యాంక్స్ టు తోడేరని ఏద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలో రావడం ఖాయమని చంద్రబాబునాయుడు సీఎం ఖావడం ఖాయమన్నారు.

## అట్టహాసంగా చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ



**బుచ్చి ఏప్రిల్ 2 ప్రభాతవార్త**బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల పంచాయితీ పరిధిలోని కాగులుపాడు వద్ద వున్న వర్చ్యాసా లేవుట్‌లో అట్టహాసంగా చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వర్చ్యాసా లేవుట్ ఎండి వాయుగండ్ల వెంకటేశ్వర్లు చత్రపతి మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ధైర్యం, సాహసానికి పట్టుదలకు మారు పేరు అయిన చత్రపతి మహారాజ్ విగ్రహాన్ని ఆ విష్కరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. హిందూ సామ్రాజ్యస్థాపకుడు, భరతమాత ముద్దుబిడ్డ, చత్రపతి శివాజీ అని ఆయన కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానం లేని రోజులలోనే అద్భుతాలు సాధించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆయన సాహసాలు, ఆయన మహిళల పట్ల సోదరభావం, ఇవ్వన్ని నేటి తరానికి ఆదర్శం అని పేర్కున్నారు. ఈకార్యక్రమంలో వర్చ్యాసా లేవుట్ వద్ద నుండి బుచ్చిరెడ్డిపాళెం వరకు కార్లు తో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. చత్రపతి శివాజీ విగ్రహాన్ని బుచ్చిరెడ్డిపాళెం మండలంలో ఏర్పాటు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చిన్నారుల నాట్యం ఆకట్టుకుంది. ఈకార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరైయ్యారు. ఈకార్యక్రమంలో వర్చ్యాసా సిబ్బంది, మండలంలోని పలువురు నాయకులు పాల్గోన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ విజయోత్సవ అభినందన సభ



**అనంతసాగరం, ఏప్రిల్2ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలో టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడు చల్లా నరసారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం టిడిపి ఎమ్మెల్సీ విజయోత్సవ అభినందన సభను నిర్వహించారు. ఈసందర్భంగా మండల టిడిపి సీనియర్ నాయకులు పాతపాటి మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన కంచర్ల శ్రీకాంత్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది టిడిపి గెలుపు కాదని , పట్టభద్రులు, విద్యావంతులు, ప్రజల గెలుపన్నారు. జగన్ ప్రనభుత్వంపై మొహంమొత్తిన ్రపజలు న్యాయ వంతమైన సుపరిపాలనకై ఎదురు చూస్తున్నారన్నారు. మూడు జిల్లాల్లో దాదాపు కంచర్ల శ్రీకాంత్‌కు 70వేల మెజార్టీ రావాల్సిన పరిస్థితిలో వైసిపి అనుచరుల దొంగ ఓట్లతో 35వేల మెజార్టీ రావడం చాలా గొప్పవిషయమని కొనియాడారు. ఓటు తుపాకిగుండుకన్నా బలమైందని , త్వరలోనే జగన్ ప్రభుత్వానికి స్వస్తి చెప్తారనా న్రు. ప్రజలకు మేలు చేస్తానని మాయమాటలు చెప్పి అధికారం చేజిక్కించుకున్నాడని ఇక ప్రజలు జగన్ మాటలు వినే పరిస్థితిలో ఎవరూ లేరన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి మూడు స్థానాల్లో విజయం సాధించడం శుభపరిణామమన్నారు. ప్రతి కార్యకర్త, నాయకులు స్వార్థం వదలిపెట్టి అందరం కలిసి కట్టుగా తెలుగుదేశం గెలుపుకు కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం తధ్యమన్నారు. జగన్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను , ఒడిదుడుకులను ఎదుర్కొంటూ రోజూగ్రామంలో మంచి కార్యక్రమాలను చేపడుతూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్న పికెపాడు గ్రామ సర్పంచ్ కత్తి లావణ్యను కొనియాడారు. అనంతరం హెల్పింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వల్లూరు శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ పార్టీ గెలుపుకోసం యువత ముందుంటుందన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపినాయకులు పాల్గొన్నారు.

## రుద్రకోటలో గడపగడపకు మన ప్రభుత్వం



**కావలి రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో ఆదివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 95వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు అందజేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతాప్‌కుమార్‌రెడ్డికి అడుగడుగునా ప్రజలు స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి అభిమానాన్ని చాటి బ్రహ్మారథం పట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడు సంవత్సరాల పాలనలో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. సంక్షేమ పథకాలు ఎవరికైనా అందని పక్షంలో తన వద్దకు తీసుకురావాలని కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలే కాకుండా ఇవ్వని వాగ్దానాలను కూడా నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అండగా వుండి రాబోవు ఎన్నికల్లో గెలిపించి మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి నాయకులు బీమా రంగారావు, నాగనగారి శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధనుష్‌ను అబినందించిన చంద్రబాబునాయుడు



**కలిగిరి, ఏప్రేల్02, ప్రభాతవార్త;**మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు కుమారుడైన బొల్లినేని ధనుష్ ఇండియా ఆఫ్రికాట్రేడ్‌కౌన్సిల్ చైర్మన్‌గాపదవీ భాధ్యతలు తీసుకోగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధనుష్‌ను మరింతగా ఎదగాలని అబిందించారు. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్‌లోని ఐటిసి కోహినూర్‌లో శనివారంరాత్రి బొల్లినేని ధనుష్ ఆద్వర్యంలో ఇండియా ఘనట్రేడ్ సమ్మిట్ 2023 కార్యక్రమం నిర్వహించారు. బొల్లినేని ధనుష్ ఇండియాఆఫ్రికా ట్రేడ్ కౌన్సిల్‌చైర్మన్‌గా హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమానికి ఇతర దేశ ప్రతినిదులతోపాటు మాజీ సిజెయస్ యల్‌వి రమణ, బొల్లినేని వెంకట రామారావులు తదితరులు ముఖ్య అతిదులుగా హాజరై నారు. కార్యక్రమం అనంతరం మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు ఇంటికి వెళ్లినధనుష్‌ను బాబు సాదరంగా ఆహ్వానించి అబినందించారు. ఈసందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వాణిజ్య విదానాలకు పరిష్కరించేందుకు స్థిరమైనసమర్దవంతమైన వ్యవస్తను ఏర్పాటు చేయడం పెట్టుబడు దారులను ఆకర్షించడంకీలకమన్నారు. ఈజీఆఫ్ దూయింగ్ బిజినస్ విదానాలను తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందన్నారు. తద్వారా ఆంధ్ర ప్రదేశ్‌కు అనేక పరిశ్రమలు తీసుకురాగలిగామనిబాబు తెలిపారు. అతి చిన్న వయస్సులోనే ధనుష్ పెద్ద బాధ్యతలు తీసుకున్నారని యువత వ్యాపారంలోనూ, వాణిజ్యంలోనూ రాజకీయాల్లోనూ చురుకుగా రాణించాలన్నారు.

## వైభవంగా మట్టల ఆదివారం



**కోవూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న శారా బిలాన్ సెంటినరీ మెమోరియల్ తెలుగు బాప్టిస్టు చర్చిలో ఆదివారం మట్టల ఆదివార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ డి. రాజేష్, సండే స్కూల్ టీచర్లు, చర్చి చైర్మన్ పి. జయప్రకాష్, వైస్ చైర్మన్ టి. లవకుమార్, కార్యదర్శి కె. రాజ్‌కుమార్, కోశాధికారి ఎం. సూరజ్‌కుమార్, ఉన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో విద్యార్థుల సంబరాలు




**కందుకూరు, ఏప్రిల్2, ప్రభాతవార్త** కందుకూరు ఆక్స్ ఫర్డ్ స్కూల్లో ప్రైమరీ, యూకెజీ విద్యార్థుల కోసం సంబరాలు నిర్వహించారు. 1వ తరగతి నుంచి5వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు. గ్రాడ్యుయేషన్ పట్టాలు అందుకున్నారు. ఈ సందర్భంగానృత్యాలతో విద్యార్థినీవిద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో నైతికత పెంపొందించుకోవచ్చునని చెప్పారు. విలువలతో కూడిన విద్యను అందించవచ్చునని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు. బండివెంకటేశ్వర్లు, బాలభాస్కర్, నరేంద్రబాబు, రామారావు సునీత తదితరులు హాజరైయ్యారు.

## వైభవంగా ధ్వజారోహణ



**వింజమూరు, ఏప్రిల్2ప్రభాతవార్త:** వింజమూరులోని సీతారాం తోటలో వెలసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 2వరోజు ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వ హించారు. ఉభయకర్తలుగా సోమిశెట్టి వెంకటశేషారెడ్డి-అరుణ దంపతులు వ్యవహరించారు. తిరుమల వేద పండితులు ఆర్యస్వామి, అవినాష్ , తేజకుమార్‌షణ్ముఖ్ బృందం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవతల పర్యవేక్షణలో చతుర్ముఖ బ్రహ్మ ఆదేశాల మేరకు గరుట్మంతుని ఆజ్ఞతో ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధ్వజారోహణ జరగడంతో దేవతలు వారి వారి స్థానాలకు వెళ్ళిపోతారని అర్చకులు తెలిపారు. రాజు లోకం క్షేమం, అభివృద్ధి, అతివృష్టి, అనావృష్టి బాధల నుండి ప్రజలకు విముక్తి కలిగించి దేశాన్ని సస్యశ్యామం చేయాల్సిందిగా సంకల్పించి సప్తదిశ బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. ధ్వజారోహణ వలన సంతానప్రాప్తి, లక్ష్మీసౌభాగ్యం కలిగేలా , పాడి , పంటల అభివృద్ధితో , యజమాని ధర్మార్ధ కామ్యార్ధి ద్వారా మోక్షప్రాప్తి కలుగుతుందని ధ్వజారోహణ అంతరార్ధమన్నారు. కార్యక్రమాలను వంశపారంపర్య ఆలయ ధర్మకర్త గణపం వెంకటరమణారెడ్డి , గణపం సుదర్శన్‌రెడ్డిలు పర్యవేక్షించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని స్వామివారి కృపాకటాక్షములకు పాత్రులయ్యారు.

## వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కోవూరులోని వీరాంజనేయస్వామి దేవస్థానం నుంచి బీజేపీ , ఆర్‌ఎస్‌ఎస్, హిందూ బంధువులు మోటార్ సైకిల్‌పై హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం ఈ ప్రాంతం నుంచి నెల్లూరుకు తరలివెళ్లారు. ఈ ర్యాలీ కోవూరు పురవీధుల మీదుగా బజారు సెంటర్, సాలుచింతల సెంటర్ నుంచి నెల్లూరు ఏసీ స్టేడియంకు చేరుకుంది. ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. కోవూరు పురవీధుల్లో చేపట్టిన ర్యాలీ ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంది.

## ఆరోపణల పర్వంలో ముగిసిన కావలిలో రెడ్‌క్రాస్ ఎన్నికలు



**కావలి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త** ఎన్నడూ లేని విధంగా ఈసారి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా ఎన్నికలు విమర్శలు, ఆరోపణల పర్వంలో ఆదివారం ముగిశాయి. సేవా సంస్థగా రక్తదానం చేసే పేరు తెచ్చుకున్న రెడ్‌క్రాస్ సంస్థ ఎన్నికలలో కూడా దొంగ ఓట్లు, అనర్హులకు ఓట్లు చేర్పించి మాములు ఎన్నికలుగా మార్చడం పట్ల మేధావి వర్గాలు విమర్శల వర్షం కురిపించాయి. ప్రాణాపాయ పరిస్థితులలో వున్న వారికి రక్తం సకాలంలో అందించి ప్రాణం నిలిపే రెడ్‌క్రాస్ సంస్థ ఆశయాలు కూడా ఆ స్థాయిలో వుండాల్సి వుండగా ఈ ఎన్నికల్లో కూడా పైరవీలు, దొంగ ఓట్లు చోటుచేసుకోవడం ఏమిటని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి నెల్లూరు, కావలిలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెండు ప్యానల్‌లు పోటీ చేశాయి. బ్యాలెట్ పేపర్లు నమూనాలతో పోటీ చేసే అభ్యర్థుల గుర్తులతో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కావలి ఆర్డీవోకు ఇక్కడ జరుగుతున్న దారుణాల్ని అరికట్టాలంటూ కొంత మంది ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. ఎట్టకేలకు కావలిలో వన్‌సైడ్‌గా ఎన్నికలు జరిగాయన్న ప్రచారం సాగింది.

**కావలి రెడ్‌క్రాస్ కేంద్ర పరిధిలో 2,295 ఓట్లు...** కావలి రెడ్‌క్రాస్ కేంద్ర పరిధిలో 2 వేల 295 ఓట్లు వుండగా ఆదివారం జరిగిన ఎన్నికలలో కేవలం 1040 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలకు జనాన్ని తీసుకొచ్చి ఓట్లు వేయించడం చర్చనీయాంశమైంది. ఈ కేంద్రంలో ఏడు బూత్‌లు ఏర్పాటు చేశారు. 1040 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. బోగోలు మండలం ఎస్వీపాళెంకు చెందిన కొంతమంది మహిళల్ని తీసుకొచ్చి ఓట్లు వేయించడం తీవ్ర సంచలనం సృష్టించింది. మున్సిపల్ వార్డు ఎన్నికల్ని తలపించే విధంగా పోటీ చేసిన కొంతమంది అభ్యర్థులు ఓట్లు చేర్పించి వారందరి చేత దగ్గరుండి ఓట్లు వేయించుకున్న సన్నివేశాలు చూసిన మేధావులు పెదవి విరిచినట్లయింది. నడవలేని ముసలమ్మలను కూడా దగ్గరుండి తీసుకొచ్చి ఓట్లు వేయించడం ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో 34 మంది పోటీలో నిలబడ్డారు.

**దొంగ ఓటుతో కొంతసేపు వివాదం...** కావలి రెడ్‌క్రాస్ కేంద్రంలో ఒక విద్యాసంస్థ నిర్వాహకుడి ఓటును వేరే వ్యక్తి వేయడంతో కొంతసేపు వివాదం చోటుచేసుకుంది. ఆ ఓటరు ఈ ఎన్నికలలో కూడా దొంగ ఓటు వేస్తే రెడ్‌క్రాస్ సేవా సంస్థ పేరు పోదా...దొంగ ఓట్లు వేయాల్సిన అవసరం ఏమిటంటూ ప్రశ్నించారు. వెంటనే కొంతమంది నిర్వాహకులు ఆ ఓటరుకు మరో ఓటు ఇచ్చి ఓటు వేయించడంతో వివాదం సద్దుమణిగింది. ఈ వార్త దావాలనంలా వ్యాపించడంతో చర్చనీయాంశమైంది. ఎంతో మంది డాక్టర్లు, దాతలు, అధికారులు ఓటు కల్గిన ఈ సంస్థలో దొంగ ఓట్లు చోటుచేసుకోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా రెడ్‌క్రాస్‌లో ఓటు హక్కుకు కొలమానం ఏమిటి, ఎవరెవరో ఓట్లు వేసేందుకు రావడం పట్ల ఈ చర్చ కూడా సాగింది.

## రెడ్‌క్రాస్ ఎన్నికల్లో ఓటు వేసిన ఎమ్మెల్యే దంపతులు



**కావలి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త** రెడ్‌క్రాస్ జిల్లా ఎన్నికలకు సంబంధించి కావలి రెడ్‌క్రాస్ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఆదివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి దంపతులు ఓటు హక్కు వినియో గించుకున్నారు. ఎమ్మెల్యే దంపతుల్ని రెడ్‌క్రాస్ బాధ్యులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అక్కడ చేరిన వారందరిని ఆప్యాయతగా పలుకరిస్తూ ఓటు వేసేందుకు వెళ్లారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు వద్దంటూ గ్రామస్తుల ఆందోళన



**ఉలవపాడు, ఏప్రిల్2, ప్రభాతవార్త**ఉలవపాడు మండలం సుబ్బరాయుడు సత్రం గ్రామస్తులు ఆందోళన బాటపట్టారు. గత రెండు రోజులుగా రైల్వేఅధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయానికి వ్యతిరేకంగా వందలాదిమంది గ్రామస్తులు రైల్వే గేటు వద్ద నిరసనకి దిగారు. గ్రామానికి వెళ్లే రైల్వే గేటును తొలగించి అండర్ బ్రిడ్జిని నిర్మించనుండటంతో గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు. దీనివల్ల వర్షాకాలంలో నీళ్లు నిలబడి గ్రామం ముంపుకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రైలుకట్ట వల్ల గ్రామం సురక్షితంగా ఉందని అయితే రహదారిని మార్చి అండర్ బ్రిడ్జి ఏర్పాటు వల్ల చిన్నపాటి వర్షానికి గ్రామం మునిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉలవపాడు నుంచి సుబ్బరాయుడు సత్రం, చాకిచర్ల పంచాయతీపరిధిలోని అనేక గ్రామాలకు ఈ రహదారి మీదుగా రవాణా సౌకర్యం ఉంది. అయితే ఇప్పటిదాకా రైలుగేటు ఏర్పాటు చేశారు. ఆ స్థానాన్ని తొలగించి బ్రిడ్జి ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల రాజుపాలెం చెరువు ఇతర వరద నీరు నిలబడిపోయి గ్రామంలోకి వస్తాయని ఆయా గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఆదివారం రైల్వే అధికారి ఈ సంఘటనా స్థలానికి వచ్చారు. గ్రామస్తులు తమకు జరిగే ఇబ్బందులను ఆయనకు వివరించారు. సరైన సమాధానం చెప్పకపోవడంతో గ్రామస్తులు రైల్వే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు జనసేన నేతలు ప్రజల ప్రాణానికి నష్టం జరిగే రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి నిలిపివేయాలని గ్రామస్తులకు సంఘీభావం తెలిపారు. అయినాబత్తిన రాజేష్, కనపర్తి మనోజ్‌కుమార్, లక్ష్మణ్ తదితరులు ఆందోళనకు మద్దతు తెలపడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీలో చేరిన 11కుటుంబాలు



**ఉలవపాడు, ఏప్రిల్2, ప్రభాతవార్త**ఉలవపాడు గ్రామానికి చెందిన 11కుంటుంబాల వారు వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో వారు తెలుగుదేశం తీర్థం పుచుకున్నారు. ఉలవపాడుకు చెందిన వైసిపి నాయకుడు షేక్. ఖాద ర్‌బాషా(వెల్డింగ్ బాషా)తో పాటు 10కుటుంబాలు తెలుగుదేశంలోకివచ్చారు. వారందరికి నాగేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఇంటూరినాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి వచ్చేవారికి అన్ని విధాలా అండదండలు ఉంటాయని చెప్పారు. కష్టపడి పనిచేస్తే పార్టీలో తగిన గుర్తింపు తప్పక వస్తుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ముస్లింలకు తీరనిఅన్యాయం జరిగిందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ముస్లింలకు రక్షణతో పాటు అనేక ప్రభుత్వ పథకాలు అమలు చేశామని గుర్తుచేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అమరనేని రాములు, బొద్దు ప్రసాద్, రాచగల్ల శివకుమార్, బెజవాడ ప్రసాద్, చిలకపాటి మధు, షేక్. రసూల్, షేక్. మున్నా, హరిబాబు, ఎం. సురేంద్ర తదితరులు హాజరైయ్యారు.

## విజయకుమార్ హత్య కేసులో కోర్టు తీర్పు చారిత్రాత్మకం




**నెల్లూరు ఏప్రిల్ 2, ప్రభాతవార్త-వైద్యం** దివంగత సామాజిక ఉద్యమకారుడు, డాక్టర్ విజయకుమార్ హత్య కేసులో కోర్టు ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుతో దోషులకు శిక్ష పడిందని డాక్టర్ విజయకుమార్ మెమోరియల్ నెల్లూరు ఆసుపత్రి ట్రస్ట్ చైర్మన్ గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక మద్రాసు బస్టాండు సమీపంలోని నెల్లూరు ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో డాక్టర్ విజయకుమార్ మిత్రులు ప్రజా సంఘాల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఏడున్నరేళ్ళ క్రితం డాక్టర్ విజయకుమార్‌ని ఆయన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో భార్య, కుమారుడు కిరాయి హంతకులతో కలిసి హత్య చేయడం దుర్మార్గమన్నారు. ఈ సంఘటన సంచలనంగా మారిందన్నారు. సమాజంలో విలువలు నశించిపోవడం బాధాకరమన్నారు. కేసును తారుమారు చేసేందుకు హంతకులు పక్కా ప్లాన్ రూపొందించుకుని అమలు చేశారన్నారు. అయితే విజయకుమార్ మిత్రుడు న్యాయవాది శేషారెడ్డి విజయకుమార్‌ది హత్యగా అనుమానించి పోలీసులకు పిర్యాదు చేయడం, పోస్టుమార్టంలో హత్యగా తేలడం జరిగిందన్నారు. కోర్టుకు సక్రమంగా అన్ని ఆధారాలు సమర్పించడంలో మిత్రులతోపాటు, ప్రజా సంఘాలు విశేషంగా కృషి చేయడం వలనే నేడు హంతకులకు యావజ్జీవ శిక్షలు పడ్డాయన్నారు. ఇందుకు సహకరించిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. హంతకులకు శిక్షలు పడినప్పటికీ వారు హైకోర్టుకు వెళ్తారన్నారు. అక్కడ కూడా హంతకులు తప్పించుకోకుండా ఉండేలా కోర్టుకు సరైన ఆధారాలు అందిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు న్యాయం జరిగేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో దివంగత విజయకుమార్ డాక్టర్ తల్లి విజయలక్ష్మి, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, లాయర్ అబ్బయ్యరెడ్డి, గాలి. శ్రీనివాసులు, నూనె. నారాయణ, మాల్యాద్రి, చక్రపాణి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడికి వెండి తీర్ధ శంఖువు బహుకరణ



**కోవూరు ఏఫ్రిల్ 2 ప్రభాతవార్త** కోవూరులోని జాతీయ రహదారిలో ఉన్న సాయిబాబా మందిరానికిపచ్చిపాల రవిశంకర్‌రెడ్డి, మాధవిలతా, పచిపాల ఉమామహేశ్వరరెడ్డి, సుస్మితలు ఆదివారం రాత్రి పవిత్ర ఉజ్జయి నుండి ప్రత్యేక తెప్పించినవెండి తీర్ధ శంఖువును ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులుజగదీష్‌స్వామి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. వీరు బాబా మందిర వ్యవస్థాపకులు పచ్చిపాల సుజాత కుమారులు, కోడళ్ళు కావడం విశేషం

## బాలికల వసతిగృహంలో సరస్వతీపూజ



మర్రిపాడు, ఏప్రిల్2ప్రభాతవార్త: మర్రిపాడు మండల కేంద్రంలోని ప్రనభుత్వ బాలికల వసతిగృహంలో విద్యార్థినీలు , సంక్షేమ అధికారి సరస్వతీ పూజను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వసతి గృహాలు సందర్శనలో భాగంగా ఉదయగిరి సాంఘిక సంక్షేమ సహాయకురాలు కె. ఆదిలక్ష్మి , కంపసముద్రం, మర్రిపాడు బాలుర, బాలికల వసతిగృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరిక్షలు వ్రాస్తున్న మూడు హాస్టల్స్ విద్యార్థిని, విద్యార్థులకు కంపసముద్రం హాస్టల్లో సంక్షేమాధికారి అంకయ్య తమ సొంత నిధులు వెచ్చించి తెచ్చిన విద్యాసామాగ్రిని సహాయ సంచాలకురాలు విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సంక్షేమాధికారులు మహ్మద్‌అలీ, సూర్యకుమారి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.